ఎడతెరిపిలేని వాన

- మత్తడి దుంకుతున్న చెరువులు, కుంటలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

మల్లాపూర్: మల్లాపూర్-మొగిలిపేట గ్రామాల మధ్య గల రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

కొడిమ్యాల, జూలై 21: జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కొడిమ్యాల మండలం పోతారం రిజర్వాయర్, కోనాపూర్‌లోని బంజరు చెరువు మత్తడి దుంకుతున్నది. పత్తి చేలు నీట మునిగాయి. కోనాపూర్, గంగారాంతాండ గ్రామాలకు వెళ్లే దారిలో ఉన్న ఒర్రెలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొడిమ్యాల నుంచి సూరంపేట వెళ్లే దారిలో కోనాపూర్ శివారులో మాటుకుంట కట్ట కోతకు గురై కోరుట్ల నుంచి కరీంనగర్ వెళ్లే ఆర్టీసీ బస్సును అధికారులు నిలిపివేశారు

మల్లాపూర్, జూలై 21: మండల వ్యాప్తంగా ఆదివారం వేకువజామున భారీ వర్షం కురిసింది. గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండాయి. మండల కేంద్రంలో దామెర నరేశ్ ఇల్లు కూలిపోగా తహసీల్దార్ వీర్‌సింగ్ పరిశీలించారు. మండల కేంద్రంలోని పెద్దచెరువు పూర్తి స్థాయిలో నిండి ప్రమాదకరంగా ఉండగా, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి పరిశీలించి, సహాయక చర్యలను చేపట్టారు. వాల్గొండ వద్ద గోదావరి నది వరద ఉధృతిని ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. మల్లాపూర్-మొగిలిపేట గ్రామాల మధ్య ఉన్న లింక్ రోడ్డుపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండల వ్యాప్తంగా సుమారు 13.2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో శ్రీనివాస్ తెలిపారు.

కథలాపూర్, జూలై 21: మండలంలోని పెగ్గెర్ల శివారులోని ఊరచెరువు నిండి మత్తడి దుంకడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పోసానిపేట శివారులోని ఎల్లమ్మ చెరువు మత్తడి దుంకుతున్నదని గ్రామస్తులు తెలిపారు.

ధర్మపురి, జూలై 21: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంతో ధర్మపురి వద్ద గోదావరి నది వరద ఉధృతి ఆదివారం పెరిగింది. ధర్మపురి వద్ద స్నాన ఘట్టాలను ఆనుకొని ప్రవహించడంతో స్నానాలకు వచ్చే భక్తులను లోతు ప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తపరిచారు. అలాగే, నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ సిబ్బంది సూచించారు. ధర్మపురి శివారులోని అక్కపెల్లి చెరువు జలకళను సంతరించుకున్నది.

సారంగాపూర్, జూలై 21: మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, పంట పొలాల్లో వరద నీరు చేరింది. గోదావరి తీర ప్రాంత గ్రామాల్లో అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. బీర్‌పూర్ మండలం రోళ్లవాగు, అరగుండాల ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చింది.

జగిత్యాల రూరల్, జూలై 21: జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలోని మోతె చెరువు నిండి మత్తడి దుంకుతున్నది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంలో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్

70.3 మిల్లీ మీటర్ల వర్షపాతం

జగిత్యాల టౌన్, జూలై 21: జిల్లాలో శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో 70.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో అత్యధికంగా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో 111.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాయికల్ మండలంలో 99.8, బీర్‌పూర్‌లో 52.4, సారంగాపూర్‌లో 72.9, ధర్మపురిలో 50.8, బుగ్గారంలో 57.2, జగిత్యాల రూరల్‌లో 69.2, జగిత్యాలలో 54.1, మేడిపల్లిలో 81.5, కోరుట్లలో 81.5, మెట్‌పల్లిలో 101.1, కథలాపూర్‌లో 85.5, కొడిమ్యాలలో 60.8, మల్యాలలో 55.0, పెగడపల్లిలో 55.3, గొల్లపల్లిలో 18.0, వెల్గటూర్‌లో 57.9, ఎండపెల్లిలో 49.4, బీమారంలో 82.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కొడిమ్యాల: మత్తడి దుంకుతున్న కోనాపూర్ చెరువు

ధర్మపురి: ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మెట్‌పల్లి: లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, జూలై 21: అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందిన బాధితులు ఆర్థిక సాయం కోసం సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు. మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన 53 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 9.14 లక్షల విలువైన ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి ఎలాల దశరథ రెడ్డి, తోట శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జేడీ సుమన్, మల్లయ్య, లక్ష్మారెడ్డి, రమేశ్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి రూరల్, జూలై 21: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన సూర్జ హాన్ బేగం అనారోగ్యంతో బాధపడుతున్నది. బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను కలిసి ఆర్థిక పరిస్థితిని వివరించగా, రూ. 1.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. బేగం కుటుంబ సభ్యులకు ఆదివారం ఎమ్మెల్యే ఎల్వోసీ మంజూరు పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

మారుతీనగర్ : మెట్‌పల్లి పట్టణంలో సాయినాథుడికి పూజలు చేస్తున్న అర్చకులు

మారుతీనగర్, జూలై 21: మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీలో గల సాయి బాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకపూజలు, అభిషేకార్చనలు చేశారు. అనంతరం సాయినాథుని పల్లకీ సేవలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మహాజన్ నర్సింలు, రాజ్‌కుమార్, శివకుమార్, తుక్కయ్య, గణేశ్, రఘుపతిరెడ్డి, నాగేశ్వరరావు, రాజు, వెంకటాద్రి, లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూలై 21: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో వీరబత్తిని కుటుంబసభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండేటి రమేశ్, ఎల్లం శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి, నారకట్ల మహిపాల్, ఆగంతపు మోహన్ పాల్గొన్నారు.

కోరుట్ల, జూలై 21: పట్టణంలోని సాయిరామ ఆలయంలో అర్చకుల వైదిక నిర్వహణలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రాయికల్/కథలాపూర్/మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి/ వెల్గటూర్, జూలై 21: రాయికల్ మండలం ఇటిక్యాల, కట్కాపూర్ గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కథలాపూర్ మండలం చింతకుంటలోని భగవాన్ శ్రీసత్యానంద మహర్షి ఆశ్రమంలోని తారకేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ పీఠాధిపతి విశోక తీర్థ స్వామి భక్తులకు సందేశమిచ్చారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, జగ్గసాగర్, ఆత్మకూర్ సాయిబాబా ఆలయాలతో పాటు వెల్లుల్ల ఓంకార దత్తాత్రేయ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లిలోని సాయి గణపతి ఆలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పెగడపల్లి సహకార సంఘం ఆధ్యక్షుడు వోరుగంటి రమణారావు-మాధవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ పల్లె లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వెల్గటూర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బండారి లావణ్య-గంగాధర్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కిషన్‌రావుపేట లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మేర్గు నరేశ్, మేర్గు మురళి, గుండాటి సందీప్‌రెడ్డి, జుపాక కిరణ్, కొండా లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సాయి, అర్చకుడు నరసింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, జూలై 21: జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్ల అసోసియేషన్ కార్యాలయంలో గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. రిటైర్డ్ అయిన 16 మంది గురువులను శాలువాలతోసత్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, వెల్ముల ప్రకాశ్‌రావు, దిండిగాల విట్టల్, సతీశ్‌రాజ్, మానాల కిషన్, సింగం గంగాధర్, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, కొక్కు నారాయణ, గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

బీమా చెక్కు అందజేస్తున్న బ్యాంక్ చైర్మన్

జగిత్యాల, జూలై 21: ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని గాయత్రి అర్బన్ బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాలలో ఆదివారం జరిగిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశానికి చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ, 45 శాఖల ద్వారా రూ. 2843 కోట్ల వ్యాపారంతో అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి సహకరించిన ఖాతాదారులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ 2024 మార్చి నాటికి లావాదేవీల నివేదికలను సమావేశంలో సమర్పించారు. కాగా, ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతాదారులు బొమ్మకంటి గణపతి, ఆమందు గంగారాం, పోటువత్తిని శంకరయ్య కుటుంబ సభ్యులకు రూ. లక్ష చొప్పున ప్రమాదబీమా చెక్కులను చైర్మన్, సీఈవో అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉపాధ్యక్షురాలు మన్నె సౌజన్య, డైరెక్టర్లు రాజిరెడ్డి, సత్యం, వై అశోక్, శ్రీనాథ్, విజయ్, వాసాల మాధవి, ఎస్ రవికుమార్, ఆర్ సతీశ్, సభ్యులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ ప్రమాణ స్వీకారం

రాయికల్, జూలై 21: వర్తకులు సమాజ సేవలో ముందుండాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు పేర్కొన్నారు. పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఆదివారం వర్తక సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా ఎలగందుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా అనంతుల సంపత్, ముక్క రంజిత్, ప్రధాన కార్యదర్శిగా నరంశెట్టి మహేశ్, కోశాధికారిగా సిద్ధంశెట్టి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా చౌడారపు లక్ష్మీనారాయణతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, మహేందర్, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూటూరి నవీన్, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు మ్యాకల రమేశ్, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు గంప ఆనందం, ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

వివాహిత ఆత్మహత్య

జగిత్యాల రూరల్, జూలై 21: జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన తూము సుమలత (36) ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సుమలత భర్త రెండేళ్ల క్రితం మృతి చెందగా, ఇద్దరు కూతుళ్లతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నది. పెద్ద కూతురు వైష్ణవికి గతేడాది వివాహం చేసింది. పెండ్లి కోసం రూ. 10 లక్షలు అప్పు చేయగా, ఎలా తీర్చాలని తరచూ బాధపడుతుండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన సుమలత ఆదివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. సుమలత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ఒంటేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

నూతన నియామకం

సౌజన్య

మెట్‌పల్లి, జూలై 21: హిందూ వాహిని సంఘటన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన పుల్ల సౌజన్య నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షురాలు భార్గవిరెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కొడిమ్యాల, జూలై 21: మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించారు. విద్యార్థులు గుంటి సాయిగణేశ్, బరిగె గౌతం, పులి ప్రణీత్, పులి రుత్విక్, అబ్దుల్ ఖాళీద్, బరిగె రిషి, ఎండీ ఇర్ఫాన్, మల్లిఖార్జున్, అబ్దుల్ మాలిక్, కరాటే కోచ్ బరిగె లక్ష్మీరాజం అభినందించారు.

గురువులకు ఆత్మీయ సత్కారం

వెల్గటూర్, జూలై 21: వెల్గటూర్‌లోని హర్షశ్రీ జూనియర్ కళాశాలలో 20 ఏళ్లుగా పని చేస్తున్న అధ్యాపకులను గురు పౌర్ణమి సందర్భంగా ప్రధాన అధ్యాపకులు ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంకోజు నరేశ్, నక్క మహేశ్, నక్క సురేశ్, అప్పన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరమైతేనే బయటకు రావాలి

కొడిమ్యాల, జూలై 21: మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇండ్ల నుంచి అత్యవసరమైతేనే బయటకు రావాలని ఎస్ఐ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ముట్టుకోవద్దన్నారు. అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేయాలని కోరారు.

అసోసియేట్ ప్రొఫెసర్‌కు సన్మానం

కొడిమ్యాల, జూలై 21: మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి జితేందర్ వరంగల్ ఎంజీఎంలో విధులు నిర్వహించి కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతిపై వచ్చిన సందర్భంగా మండల ఆర్ఎంపీలు, పీఎంపీలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం నాయకులు పులి వెంకటేశం, కొండూరి ప్రవీణ్‌కుమార్, పల్లి లింగం కుమార్, సురుగు సుదర్శన్, మొగిలిపాలెం శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, రామిడి సతీశ్‌రెడ్డి, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మెట్‌పల్లి, జూలై 21: పట్టణంలోని ఇంద్రనగర్‌కు చెందిన అజయ్ గత నెలలో సెల్‌ఫోన్ పోగొట్టుకోగా, సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాధితుడికి ఎస్ఐ చిరంజీవి సెల్‌ఫోన్ అప్పగించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మేడిపల్లి, జూలై 21: ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సూచించారు. భీమారం మండల కేంద్రంలో ఆదివారం వారు ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకులు చెక్కపెల్లి సంజీవ్, చెక్కపెల్లి రఘు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

కథలాపూర్, జూలై 21: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన ముంజ దశాగౌడ్ ఆదివారం ఈత చెట్టుపై నుంచి కింద పడగా తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. చికిత్స కోసం దవాఖానకు తరలించినట్లు కుటుంబసభ్యులు చెప్పారు.

వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

మెట్‌పల్లి రూరల్, జూలై 21: వీధికుక్క దాడిలో ఓ చిన్నారి గాయపడిన ఘటన మండలంలోని ఆత్మనగర్‌లో ఆదివారం జరిగింది. ఆత్మనగర్‌కు చెందిన వేములవాడ రిషిక స్నేహితులతో కలిసి ఆరుబయట ఆడుకుంటున్నది. వీధిలో తిరుగుతున్న కుక్క ఒక్కసారిగా చిన్నారులపై దాడి చేయగా, రిషికి చేతికి గాయాలయ్యాయి. చిన్నారికి మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలో చికిత్స చేయించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు

కోరుట్ల, జూలై 21: పట్టణంలోని ప్రకాశం రోడ్డులో గల పలు కాలనీల్లో వరద నీరు నిలిచి బురదమయం కావడంతో నీరు సాఫీగా వెళ్లేలా ఎక్స్‌కవేటర్‌తో ఆదివారం మున్సిపల్ అధికారులు కాలువలు తీయించారు. కాగా, పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ పరిశీలించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల రూరల్, జూలై 21: మండలంలోని మోహన్‌రావుపేట, వెంకటాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గుమ్లాపూర్, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, వెంకటాపూర్ గ్రామాలకు సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో రూరల్ ఏఈ భూక్యా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల, జూలై 21: పట్టణంలోని 15వ వార్డు బస్తీ దవాఖానలో ఆదివారం వినాయక లిటిల్ స్టార్ పిల్లల దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. దవాఖాన వైద్యులు ఆడెపు హర్షిత, అనురాగ్ 300 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఇక్కడ కౌన్సిలర్లు ఆడెపు కమల-మధు, రేష్మా రఫీ, కాలనీవాసులు ఉన్నారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

రాయికల్/సారంగాపూర్, జూలై 21: రాయికల్ మండలం రాజనగరం తండా, సారంగాపూర్ మండలం ధర్మనాయక్ తండాలో ఆదివారం గిరిజనులు తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. ధర్మనాయక్ తండాలో మాజీ సర్పంచ్ భుక్యా సంతోష్ నాయక్, గిరిజన సంఘం అధ్యక్షుడు రవినాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు

మెట్‌పల్లి రూరల్, జూలై 21: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వెల్లుల్ల శివారులోని మర్రి వద్ద విట్టపేట వెళ్లే దారిలో చెట్టు విరిగిపడింది. దీంతో వెల్లుల్ల-విట్టంపేట మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శి నారాయణ, ఏఎస్ఐ బేగ్ ఘటనా స్థలానికి వెళ్లి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించి, రాకపోకలను పునరుద్ధరించారు.

కల్వర్టును పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల, జూలై 21: పట్టణంలోని 19వ వార్డులో ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజీ కల్వర్టును ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు. త్వరలోనే కల్వర్టు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జగిత్యాల బైపాస్‌లో రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకుడు శంకర్ ఉన్నారు.

ఆలయంలో హరికథ

కొడిమ్యాల, జూలై 21: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరాలయంలో శనివారం రాత్రి హరిత కథ కాలక్షేపం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, జూలై 21: జగిత్యాల రూరల్ మండల మాజీ ఎంపీపీ రాజేంద్రప్రసాద్ తండ్రి అనారోగ్యంతో హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

కొడిమ్యాల, జూలై 21: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలోని ఆలయ పరిసరాల చుట్టూ గల కొండచుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం 16వసారి చేపట్టారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

సారంగాపూర్, జూలై 21: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్‌కు చెందిన దుంపటి అశోక్ సారంగాపూర్ మండలం అర్పల్లిలో మందుల బస్తా తేవడానికి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. రత్నాల బావి సమీపంలో అనంతారం గ్రామానికి చెందిన అనిల్‌చారి అతివేగంగా ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైనట్లు పేర్కొన్నారు. అశోక్ భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కొడిమ్యాల, జూలై 21: మల్యాలలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ నరేశ్ వివరాల ప్రకారం.. మల్యాలకు చెందిన పుప్పాల దేవయ్యకు గత 15 రోజుల క్రితం ప్రమాదానికి గురై గాయపడ్డాడు. అప్పటి నుంచి తన బావమరిది ఇంట్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఇంటి తలుపులు తెరిచి చూసే సరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. రూ. 43 వేల నగద